క్లుప్తంగా

పాఠశాల తనిఖీ



ఉపాధ్యాయులతో వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ చెన్నారెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను బుధవారం డాక్టర్ చెన్నారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులకు రక్తపరీక్షలు, ప్రతి గురువారం ఐరన్ మాత్రలు వేస్తున్నారా అని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాంకు వితరణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు నీళ్ల ట్యాంకును వితరణగా అందించారు. మండలంలోని మల్కాపురం గ్రామంలోని పంచాయతీ స్కూల్‌కు వాటర్ ట్యాంకును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్‌కు యువర్స్ ఫౌండేషన్ సభ్యుడు, దాత వంకదారి రామచంద్రగుప్త తన భార్య సుజాతమ్మ జ్ఞాపకార్థం అందించారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, డాక్టర్ బీవీసుబ్బారావు, బీఆర్ రంగనాథ్, బండి నాగేంద్ర, జయంతి వినోద్ తదితరులున్నారు.

యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల నిర్వాహకులు

ధర్మవరం అర్బన్: యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తమ విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద కళాశాల కరస్పాండెంట్ రిజ్వాన్‌బాష తెలిపారు. స్థానిక కళాశాలలో బుధవారం క్రీడాకారులు మొహమ్మద్ సాదిక్, పెద్దబాబును అభినందించారు. కళాశాల ఏఓ కరిముల్లా, అధ్యాపకులు అభినందించారు.

నేటి నుంచి అన్నదానం

ముదిగుబ్బ: మండల కేంద్రంలో వెలసిన పంచగిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నుంచి అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సోమగట్టు సింగారెడ్డి తెలిపారు. 16 సంవత్సరాల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయ్యప్ప మాలధారులు అన్నదానం చేయాలంటే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు.

విద్యార్థుల అన్నదానం

ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్యగుట్టలోనున్న తిక్కస్వామి ఆలయం వద్ద బుధవారం సూర్య స్కూల్ విద్యార్థులు ప్రజలకు అన్నదానం చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండో రోజు పాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు, ఉపాధ్యాయులు పోతలయ్య, ప్రభావతి, కళావతి, మారుతి తదితరుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

తలుపుల: జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు విరిశాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తలుపుల సచివాలయం-3లో బుధవారం 'వై ఏపీ నీడ్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కూరగాయల మార్కెట్ వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి, సేవాదళ్ జోన్ ఇన్‌చార్జి డీకే బాబు, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటినీ సందర్శించాలి

నల్లచెరువు: పథకాల లబ్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని ఎంపీపీ రమణారెడ్డి అన్నారు. మేజర్ పంచాయతీ సచివాలయం-2 పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హైదర్‌వలి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ సుమియా, సచివాలయ కన్వీనర్లు డాక్టర్ శంకర్, ఈశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ ఉన్నారు.

గాండ్లపెంట మండలంలో..

గాండ్లపెంట: మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ బీసీ కన్వీనర్ జక్కల నరసింహగౌడ్, మదార్‌వలీ, వలంటీర్లు తదితరులున్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం

తనకల్లు: పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గోళ్లవారిపల్లిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సరస్వతి, నాయకులు జంగమరెడ్డి, చిదానందరెడ్డి, శంకర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, రామ్‌దేశాయ్, రెడ్డెప్పరెడ్డి తదితరులు ఉన్నారు.



బత్తలపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

పథకాలను వివరించండి

అమడగూరు: సంక్షేమ పథకాలను వివరించి రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని తెలియజేయాలని చినగానిపల్లి గ్రామ సర్పంచ్ సరస్వతి పేర్కొన్నారు. బుధవారం చినగానిపల్లి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జయప్ప, కార్యదర్శి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

బత్తలపల్లి: పేదల మోములో చిరునవ్వు ఉండాలంటే వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. అప్పరాచెరువు గ్రామ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు వెంకటరంగారెడ్డి, లింగమయ్య తదితరులున్నారు.

ధర్మవరం రూరల్: దర్శనమల సచివాలయంలో 'వై నీడ్స్ ఏపీ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ధర్మవరం మండలం జేసీఎస్ కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, నాగరత్నమ్మ, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ మాలగుండ్లపల్లి కేశవరెడ్డి, ఎంపీటీసీ కవిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని సచివాలయం-3లో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, కిరణ్‌మోహన్‌రెడ్డి, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగనదే

ఎన్పీకుంట: హామీలన్నీ నెరవేర్చి సీఎం చరిత్ర సృష్టించారని ఎంపీపీ ఈటెరాము, కన్వీనర్ కొత్తరంగారెడ్డి పేర్కొన్నారు. ఎన్.పీ.కుంట-2 సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. సర్పంచ్ ఆంజినమ్మ, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బయారెడ్డి, నాయకులు ఉన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

కనగానపల్లి: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్ అన్నారు. దాదులూరు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనిల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, రమణారెడ్డి, సర్పంచ్ మురళి పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్నివర్గాలకు సమన్యాయం

రామగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకూ సమన్యాయం సాధ్యమని మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి అన్నారు. మండలంలోని గంతిమర్రి సచివాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల పట్టికను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు

చెన్నేకొత్తపల్లి: రాష్ట్ర భవిష్యత్తుకోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చెన్నేకొత్తపల్లి సచివాలయం- 2పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనశ్రీ, నాయకులు హనుమంత డ్డి, చిన్నా, బొగ్గు కిష్ట, ఎస్టీ డీ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నల్లచెరువు: విద్యుదాఘాతంతో గాయపడిన కె.పూలకుంట గ్రామానికి చెందిన మేకల నాగరాజు (28) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్ధారెడ్డి బుధవారం గ్రామానికి విచ్చేసి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేశారు. ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌వలి, సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు నాసు నరసింహులు, గోవిందురెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్, నాగభూషణ యాదవ్, రఫీ, కుళ్లాయప్ప, గోపాల్,ఎం.అంజి, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి..

ఎన్పీకుంట: మండల కేంద్రానికి చెందిన షేక్. బాబ్జాన్ (వెల్డర్) కొంత కాలంగా పేగు సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్ధారెడ్డి నాయకులతో కలిసి బాధితుడి ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో ఆరా తీశారు. రూ.50,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, అస్లాం, పవన్, వెంకటనారాయణరెడ్డి, అల్లాబక్షు తదితరులు ఉన్నారు.



నాగరాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

తనకల్లు: స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కోసం పుస్తక పఠనం ఏర్పాటు చేశారు. గ్రంథాలయాధికారి మస్తాన్‌వలి మాట్లాడుతూ ఈ నెల 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలోని గ్రంథాలయంతో పాటు కటారుపల్లి శాఖ గ్రంథాలయంలో 56 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు ఫరియాబాను, లక్ష్మీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: విద్యతోనే ప్రగతి సాధ్యమని, అందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని గ్రంథాలయ అధికారిణి శాంతమ్మ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో బుధవారం పుస్తకప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

బత్తలపల్లి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బత్తలపల్లి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: విద్యార్థి దశలోనే పుస్తక పఠనం అలవరుచుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణంలో ఉన్న గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఆంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు: విద్యార్థి దశలోనే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాధికారి నాగేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అమడగూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

నేడు ప్రెస్ అకాడమీ చైర్మన్ రాక

పుట్టపర్తి అర్బన్: సి. రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు జిల్లాలో రెండు రోజులు పర్యటించనున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు.. గురువారం సాయంత్రం 5.30 గంటలకు ఆయన అనంతపురం నుంచి లేపాక్షికి చేరుకొని వీరభద్రస్వామిని దర్శించుకుంటారు.రాత్రి 7.30కు పుట్టపర్తి ప్రశాంతినిలయం చేరుకొని బస చేస్తారు. 17వ తేదీ ఉదయం సత్యసాయి మహాసమాధి దర్శించుకుంటారు. ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో మీడియా ప్రతినిధులతో సమావేశం ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటలకు కదిరి వెళ్లి ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుంటారు.

కర్ణాటక మద్యం పట్టివేత

తనకల్లు: కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ సైదులు బుధవారం తెలిపారు. కదిరికి చెందిన అలీ, ముబారక్ అనే వ్యక్తులు ఆటోలో మద్యాన్ని తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న సెబ్ పోలీసులు కుమ్మరిండ్లు క్రాస్ వద్ద పట్టుకున్నారు. 480 టెట్రా ప్యాకెట్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓడీచెరువు: మండల పరిధిలోని సుందరయ్యకాలనీలో ఎస్ఐ మల్లికార్జున రెడ్డి బుధవారం గ్రామ సభ నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రజలు అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

బత్తలపల్లి: స్థానిక వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షులు చల్లా శ్రీరాములు ఏడవ అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులతో పాటు యువత, మహిళలకు రుణాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ కో ఆపరేటివ్ అధికారులు ఫణిరాజు, వెంకటరామిరెడ్డి, వెంకటేష్, మరియదాస్, లీలావతి, సీఈఓ, సిబ్బంది తదితరులున్నారు.

కొత్తచెరువులో...

కొత్తచెరువు: మండల పరిధిలోని బండ్లపల్లి సహకార సంఘంలో బుధవారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం అధ్యక్షులు తిప్పారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ రామాంజినేయులు, సిబ్బంది సురేష్, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

డీఆర్పీలకు సహకరించాలి

ఎన్పీకుంట: సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులను డీఆర్పీలు తనిఖీ చేసే సమయంలో వారికి ఫీల్డ్ అసిస్టెంట్‌లు సహకరించాలని ఎంపీపీ రాము, ఏపీఓ చంద్రశేఖర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం సామాజిక తనిఖీ బృందం సభ్యులతో ఎంపీపీ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మనోహర్, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, ఎస్ఆర్పీ నాగరాజు, ఏపీఓ చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ జేఈ రమేష్, నాయకులు గోవిందునాయక్, బయారెడ్డి, డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కొత్తచెరువు: గుడికట్ల సంబరాలను విజయవంతం చేయాలని జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జె.చెన్నప్ప పిలుపునిచ్చారు. బుధవారం కొత్తచెరువులో కార్యక్రమ పోస్టర్లు విడుదల చేశారు. ఈ నెల 19న కొత్తచెరువులో గుడికట్ల సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, వెంకటనారాయణ, రామకృష్ణ, ప్రభాకర్, పెద్దన్న, శ్రీనివాసులు, ఎల్ఐసీ రామాంజినేయులు, కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గడువులోపు ఫిర్యాదుల పరిష్కారం

ధర్మవరం రూరల్: రాజకీయ నేతల ద్వారా వచ్చిన ఫిర్యాదులను గడువులోపు పరిష్కరిస్తామని ఆర్డీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు తొలగింపులు, బదిలీలు, నూతన ఓటర్ల నమోదు, విధి విధానాలపై రాజకీయనేతలతో చర్చించారు. నియోజకవర్గంలో బీఎల్ఓలతో, తహసీల్దార్లతో మరోసారి సమావేశం నిర్వహించి సమగ్ర జాబితా వచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు.

కరువు సహాయక చర్యలు చేపట్టండి

కనగానపల్లి: ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో వెంటనే రైతులను ఆదుకునేలా సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మహదేవ తదితరులున్నారు.

ఆట వస్తువుల పంపిణీ

కనగానపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు అధికారులు ఆట వస్తువులు, వంట సామాన్లు పంపిణీ చేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద బుధవారం ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవి పాఠశాల హెచ్ఎంలకు అందజేశారు.

బీమా సొమ్ము అందజేత

కదిరి అర్బన్: సర్వీసులో ఉండి చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎంఎం బాషాకు సంబంధించిన పీఎఫ్ డబ్బు రూ.2.50 లక్షలు బుధవారం మృతుని భార్య అమీదాకు అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ హరిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో బంగారు భవిత



గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ధర్మవరం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాలప్ప, ముకుంద హాజరై విద్యార్థులకు పుస్తక పఠనం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. పుస్తకాలను చదివి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది నాయక్, శివమ్మ, గంగాధర్, ముకుంద, పాఠకులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే రుణాలు



బ్యాంకు వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సిబ్బంది

పుట్టపర్తి: సహకార బ్యాంకులో తక్కువ వడ్డీకే రుణాలను ఇస్తున్నామని బుక్కపట్నం మండలంలోని మారాల ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బ్యాంకులో 70వ అఖిలభారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. రైతులు, యువకులు, మహిళలకు స్వయం ఉపాధి కోసం రుణాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీసీబీ ముదిగుబ్బ బ్రాంచ్ మేనేజర్ గోపాల్, సీఈఓ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన బత్తల



కదిరి అర్బన్: హిందూపురం పట్టణంలో బుధవారం సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు సామాజిక సాధికార బస్సుయాత్రకు హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. క్రిష్ణయ్యతో భేటీ అయ్యారు.